క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన వ్యాపారులు


ప్రియాంకకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వ్యాపారులు

కొత్తగూడెంఅర్బన్: నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రియాంకను కొత్తగూడెం చిరు వ్యాపారుల సంఘం నాయకులు, క్లాత్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి, కొత్తగూడెంలో వ్యాపార పరిస్థితులను వివరించారు. కార్యక్రమంలో మొరిశెట్టి భవాని ప్రసాద్, ముక్కా మధు, మొరిశెట్టి అనిష్‌కుమార్ పాల్గొన్నారు.
ఇల్లెందు: కలెక్టర్ ప్రియాంక అలను జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగాల రాజేందర్ మంగళవారం కొత్తగూడెంలోని కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి


మాట్లాడుతున్న రవి

టేకులపల్లి: సీపీఎస్‌ను రద్దు చేసి 30 శాతం ఐఆర్‌తోపాటు, ఉపాధ్యాయులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం సభ్యత్వ వారోత్సవాల సందర్భంగా సులానగర్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం ఎన్నికలకు ముందే రద్దు చేయాలని, ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న డీఏ, పీఆర్సీ ఎరియర్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నోట్ పుస్తకాల పంపిణీ

పాల్వంచరూరల్: మండల పరిధి లక్ష్మీదేవిపల్లిలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం జూలూరుపాడు వాసవీ క్లబ్ అధ్యక్షుడు మల్లేష్, అనిత వాసవీ క్లబ్ అధ్యక్షురాలు మణి చేతుల మీదుగా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గూడెపు శ్రీనివాస్, చలవాది ప్రకాశ్, చలువాది రాజ్యలక్ష్మి, ఉప్పుల వెంకటేశ్వర్లు, ఇందిర పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పర్యటన


పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న డీవీ

ఇల్లెందు: మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మంగళవారం కమిషనర్ అంకు షావలీతో కలిసి పలు వార్డులలో పర్యటించి శానిటేషన్ తీరును పర్యవేక్షించారు. అనంతరం మంచినీటి చెరువును పరిశీలించారు.

ప్రారంభానికి ఠాణా సిద్ధం

సుజాతనగర్: సుజాతనగర్ మండల కేంద్రంలో ఆధునిక హంగులతో నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ.2 కోట్లు ఖర్చు చేసి ఈ భవన నిర్మాణ పనులకు 2020 డిసెంబర్‌లో శంకుస్థాపన చేశారు. 17 కుంటల విస్తీర్ణంలో పోలీస్‌స్టేషన్‌ను నిర్మించారు. ఇప్పటి వరకు వైద్య ఆరోగ్యశాఖకు చెందిన భవనాన్ని పోలీస్‌స్టేషన్‌గా ఉపయోగిస్తున్నారు. ఈ నెల 27న హోం శాఖ మంత్రి మహమూద్ అలీ ఈ పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించనున్నారు.

ఘనంగా పీర్ల ఉత్సవం

జూలూరుపాడు: మొహర్రం పర్వదినాన్ని పురస్కరించుకొని జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల్లో పీర్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఏడో రోజు పీర్ల చావిడిలోని సవారీని జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల్లో మేళతాళాలతో ఊరేగించారు. పదో రోజు శుక్రవారం ఉత్సవాలు ముగియనున్నాయి.

మంజూరు సరే.. కేటాయింపు ఏది?

- పంచాయతీల భవన నిర్మాణాలకు దొరకని ప్రభుత్వ స్థలాలు
- పక్కా భవనాలు లేక అవస్థలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు


గిరిజన ఆశ్రమ పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన కిన్నెరసాని గ్రామపంచాయతీ కార్యాలయం

పాల్వంచరూరల్: గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు మంజూరై ఏడాది కావస్తున్నా వాటి నిర్మాణానికి ప్రభుత్వ స్థలం దొరకని పరిస్థితి నెలకొంది. కొత్తగ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం పక్కాభవనాలను మంజూరు చేసింది. కానీ స్థలాలు దొరకక నిర్మాణాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. జిల్లాలోనే అత్యధిక గ్రామపంచాయతీలు కలిగిన పాల్వంచ మండలంలో మొత్తం 36 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో ఉన్న 11 గ్రామ పంచాయతీలకు పక్కా భవనాల సౌకర్యం ఉండగా కొత్తగా ఏర్పాటైన 25 గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు లేవు. కొన్ని నెలకు రూ.3వేలు చెల్లించి అద్దె భవనాల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. నారాయణరావుపేట, దంతలబోరు ఎస్సీకాలనీ గ్రామపంచాయతీలకు అద్దె భవనాలు కూడా లేవు. చెట్ల కిందనే సమావేశాలు నిర్వహిస్తున్న దుస్థితి.

భవనాలు మంజూరైన గ్రామపంచాయతీలు..
రేగులగూడెం, లక్ష్మీదేవిపల్లి, కారెగట్టు, సత్యనారాయణపురం, పునుకుల, కోడిపుంజులవాగు, కిన్నెరసాని, ఇల్లెందులపాడుతండా, తవిశలగూడెం, కొత్తసురారం, బిక్కుతండా, పాల్వంచ లక్ష్మీదేవిపల్లి, బస్వతారకకాలనీ, కేశవపురం, నాగారంకాలనీ, రంగాపురం, నారాయణరావుపేట, సంగం, ఉలవ్వనూరు బంజర, మల్లారం, ఇల్లెందులపాడుతండా, రెడ్డిగూడెం గ్రామపంచాయతీలకు గతేడాది ప్రభుత్వం పక్కాభవనాలు మంజూరు చేసి ఒక్కో భవనానికి రూ.20లక్షలు మంజూరు చేసింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 12, ఐటీడీఏ శాఖ 13 భవనాల నిర్మాణం చేపడుతుంది. అయితే ఒక దంతలబోరు ఎస్సీకాలనీ, మందేరకలపాడు పంచాయతీల భవనాలు మాత్రం నిర్మాణ దశలో ఉన్నాయి. కారెగట్టు గ్రామంలో పంచాయతీ భవన నిర్మాణం చేసే స్థలంపై ఫారెస్ట్ అధికారుల అభ్యంతరంతో పనులు నిలిచిపోయాయి.

అద్దెభవనాల్లో అరకొర వసతులు...
అద్దెభవనాల్లో కొనసాగుతున్న గ్రామపంచాయతీల్లో ఇరుకైన గదులు, కనీస సౌకర్యాలు తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలల లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని ఆయా పంచాయతీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థలాలు చూపాలని ఒత్తిడి చేస్తున్నాం



మండలంలో 25 గ్రామపంచాయతీలకు పక్కా భవన నిర్మాణాల కోసం ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.20లక్షల చొప్పున మొత్తం రూ.4.70 కోట్లు ఈజీఎస్ కింద గతేడాది మంజూరయ్యాయి. ఆయా భవన నిర్మాణాలకు స్థలాలు కేటాయించాలని ఒత్తిడి చేస్తున్నాం. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భవనాలను ఆగస్టు 15 నాటికి ప్రారంభిస్తాం.
– బి.అప్పారావు, ఎంపీడీఓ

అద్దె భవనంలో ఇబ్బందులు



పాండురంగాపురం తండా గ్రామపంచాయతీకి భవనం లేక అద్దె భవనంలో నడుపుతున్నాం. కానీ అద్దె భవనంలో కనీస సౌకర్యాలు లేవు. ఈ కారణంగా ఏదైనా సమావేశం నిర్వహించినప్పుడు మరీ ఇబ్బందిగా ఉంటోంది. వెంటనే మా పంచాయతీలో స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలి. అధికారులు చొరవ తీసుకోవాలి. – **జగదీష్‌కుమార్,**
సర్పంచ్, పాండురంగాపురం తండా

స్థలాలను పరిశీలిస్తున్నాం



మండలంలో మంజూరైన గ్రామపంచాయతీలకు ఇప్పటికే 20 జీపీల భవనాలకు స్థలాలను కేటాయించడం జరిగింది. మరో ఏడు పంచాయతీలకు స్థలాలను అందుబాటులో లేవు. అయినా ఆయా గ్రామస్తుల ఆధ్వర్యంలో పరిశీలిస్తున్నాం. వాటిని కూడా వీలైనంత త్వరలోనే కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించేలా చూస్తాం.
– రంగాప్రసాద్, తహసీల్దార్

24 గంటలూ వైద్యసేవలు అందించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సుజాతనగర్: సుజాతనగర్ ప్రభుత్వాస్పత్రిలో 24 గంటల పాటు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాస్పత్రి ఎదుట జోరువానలో మంగళవారం నిరసన తెలిపారు. కామేష్ మాట్లాడుతూ.. మండలంలోని 15 గ్రామాల ప్రజల ఆరోగ్యం ఈ ఆస్పత్రి మీద ఆధారపడి ఉన్నట్లు చెప్పారు. ఈ ఆస్పత్రిని ఇటీవల 24 గంటల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసినా ఆ స్థాయిలో సేవలు అందడం లేదన్నారు. వైద్యులు అందుబాటులోకి ఉండకపోవడంతో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, నాగుల రవికుమార్, కాకటి బాబు, సతీష్ పాల్గొన్నారు.

హరితహారం మొక్కల పంపిణీ


మొక్కలు అందజేస్తున్న చైర్‌పర్సన్, మున్సిపల్ సిబ్బంది

కొత్తగూడెంఅర్బన్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా 6వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మంగళవారం ఇంటింటికీ ఆరు మొక్కల పంపిణీ చేశారు. మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ సమతుల్యతకు మొక్కల నాటడంతో పాటుగా వాటి సంరక్షణ కూడా చేపట్టే విధంగా ప్రజలందరినీ భాగస్వాములుగా చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మెప్మా టీఎంసీ నాగయ్య, సీఓ శాంతన్‌కుమార్, శిరీష, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహన్ పాల్గొన్నారు. అనంతరం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి పాత కొత్తగూడెం పునరావాస కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఉన్నవారిని సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొడగాని పరమేష్ యాదవ్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, అంబుల వేణుగోపాల్, రుక్మాంగధర్ బండారి పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యం


కేక్ కట్ చేస్తున్న రామారావు

పాల్వంచ: విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమం, సమస్యల సాధన కోసం కృషి చేయడమే యూనియన్ లక్ష్యం అని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు అన్నారు. స్థానిక కేటీపీఎస్ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో 11వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెండా ఆవిష్కరించారు.
రామారావు మాట్లాడుతూ.. యూనియన్ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. అనంతరం పలువురు యూనియన్‌లో చేరడంతో కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, శివరాం, సుమన్, కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భరత్ కుటుంబానికి పరామర్శ


భరత్ తల్లిని ఓదారుస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

టేకులపల్లి: టేకులపల్లి మండలం తడికలపూడి గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థి కల్తి భరత్ (15) ఈనెల 17న పాముకాటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మంగళవారం ఇల్లెందు ఎమ్మెల్యే బాణోతు హరిప్రియ భరత్ ఇంటికి వెళ్లి తల్లిదండ్రులు, సోదరుడిని పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బానోతు రామ, బాణోతు కిషన్, దాదు, రమేష్, శ్రీను, నాగులు, అంజి, రామ చంద్రు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన సీఐ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ సీఐగా మురళీ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు. ఆయనకు ఎస్సైలు, సిబ్బంది స్వాగతం పలికారు.

నేడు త్రైపాక్షిక భద్రత సమావేశం

ఇల్లెందు: సింగరేణి ఇల్లెందు ఏరియాలోని ఆఫీసర్స్ క్లబ్‌లో బుధవారం 16వ త్రైపాక్షిక భద్రత సమావేశం జరగనుంది. ఈ ఏర్పాట్లను ఏరియా జీఎం జాన్ ఆనంద్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పంజాల శ్రీనివాస్, ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

గేటుకు తాళం..

సాక్షి ఎఫెక్ట్..


క్రీడా మైదానం గేటుకు తాళం వేసిన దృశ్యం

పాల్వంచరూరల్: కిన్నెరసానిలో పోలీసుస్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులు పరిష్కారానికి గిరిజన ఆశ్రమ క్రీడా పాఠశాల మైదానాన్ని వేదికగా చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 24న 'రచ్చబండగా ఆశ్రమ క్రీడా పాఠశాల'అనే శీర్షికతో సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు స్పందించారు. ఈ మేరకు గేటుకు తాళం వేసి మైదానంలోకి ఇతరులు రాకుండా చర్యలు తీసుకున్నారు.

జీఓ విడుదలపై హర్షం

కొత్తగూడెంఅర్బన్: వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి, జీఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గాంధీపథం చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ చింతలచెర్వు గోర్షము ఆధ్వర్యంలో వీఆర్ఏలకు స్వీట్లు పంపిణీ చేశారు.

బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

మణిపూర్‌లో మహిళలపై జరిగిన అత్యాచారానికి నైతిక బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బైరన్ సింగ్ రాజీనామా చేయాలని వామపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గ వ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు మాట్లాడుతూ.. మతోన్మాద ముసుగులో మహిళలపై, దళిత, గిరిజనులపై జరుగుతున్న అరాచకాలను సహించేది లేదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఉన్మాదులను పెంచి పోషిస్తోందని ఆరోపించారు. మణిపూర్ రాష్ట్రపతి పాలన విధించాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: వామపక్షాల ఆధ్వర్యంలో మానవహారం


సింగరేణి(కొత్తగూడెం): నిరసన తెలుపుతున్న సీపీఐ, సీపీఎం నాయకులు


జూలూరుపాడులో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష నాయకులు


పాల్వంచ: అంబేద్కర్ సెంటర్‌లో...

ఖాళీ బిందెలతో మహిళల ధర్నా


నిరసన తెలుపుతున్న మహిళలు

సింగరేణి(కొత్తగూడెం): పాతకొత్తగూడెం ప్రజల తాగునీటి సమస్య మున్సిపల్ అధికారులకు, పాలకులకు పట్టదా... అని సీపీఎం పట్టణ కార్యదర్శి లిక్కిబాలరాజు ప్రశ్నించారు. పాతకొత్తగూడెంలోని మూడు, నాలుగు వార్డులలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని, కోరుతూ మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో వార్డు ప్రజలు ఖాళీబిందెలతో మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. బాలరాజు మాట్లాడుతూ.. పాతకొత్తగూడెంలో చాలాకాలంగా ఉన్న తాగునీటి ఎద్దడి పరిస్థితిని అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయిందన్నారు. కేవలం కిన్నెరసాని పైప్‌లైన్ ద్వారా మాత్రమే మంచినీటి సౌకర్యం ఉందని, ఆ పంపులు 15 రోజులకు ఒకసారి మాత్రమే వస్తుందని, తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నా ఎవరూ పట్టించుకోవటం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సందకురి లక్ష్మి, ఆవుల శ్రీరాములు, కొలిపాక వెంకటేశ్వర్లు, సాహెబి ,మున్ని లక్ష్మి, దుర్గా శ్రీను పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలివ్వండి


మాట్లాడుతున్న చంద్రశేఖర్

ఇల్లెందు: అర్హులైన పేదలందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రాయల చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇల్లెందు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. తెలంగాణలో 11 లక్షల మంది పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం నాలుగున్నర లక్షల మందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ.. తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతం 5వ షెడ్యూల్డ్ పరిధిలో గిరిజన చట్టాలకు లోబడి మూడు తరాలుగా ఇదే ప్రాంతంలో నివసిస్తున్నా గిరిజనేతర పేదలతో పాటు గిరిజనులకు పట్టాలు రాలేదని పట్టాల సాధన కోసం ప్రజలంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో నాయిని రాజు, ఈసం శంకర్, చంద్ర అరుణ, అజ్మీర బిచ్చా, బోసు, సావిత్రి, అజయ్, శ్రీరామ కోటయ్య, పూనెం కుమార్, జి.భాస్కర్, మంగయ్య, కొమరం శాంతయ్య, బొర్ర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన హత్తీరామ్


వినతిపత్రం అందజేస్తున్న హత్తీరామ్

టేకులపల్లి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డిని టేకులపల్లికి చెందిన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడోత్ హత్తీరామ్ నాయక్ మంగళవారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు కాంట్రాక్ట్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యలు కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వివరించినట్లు పేర్కొన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు పార్వతి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తత


ఇల్లెందురూరల్: వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ హేమంత్‌కుమార్

ఇల్లెందురూరల్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రొంపేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కవిత అన్నారు. సుభాష్‌నగర్ గ్రామపంచాయతీలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని పలు గృహాలను సందర్శించి పరిశుభ్రంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లాల మంగమ్మ, ఎంపీటీసీ శీలం ఉమ, వార్డు సభ్యుడు ఆళ్ల నాగేశ్వరరావు, డాక్టర్ హేమంత్‌కుమార్, ఏఎన్ఎంలు విజయశ్రీ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.
జూలూరుపాడు: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మాచినేనిపేటతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎస్ రత్నకుమార్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎంలు ఝాన్సీరాణి, జీజ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, జీఓ 51 రద్దు చేసి కేటగిరి వారీగా వేతనాలు పెంచాలని జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6న ప్రారంభమైన సమ్మె మంగళవారానికి 20వ రోజుకు చేరింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కార్మికులు, నాయకులు కోరారు. కార్మికులకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. – సాక్షి నెట్‌వర్క్


జూలూరుపాడులో అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న గ్రామ పంచాయతీ కార్మికులు


ఇల్లెందురూరల్: మాట్లాడుతున్న ఎన్డీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మధు


టేకులపల్లిలో సమ్మె చేస్తున్న జీపీ మహిళా కార్మికులు

అటెన్షన్ ప్లీజ్

పొంచి ఉన్న ప్రమాదం

ఇల్లెందు పట్టణంలోని బుగ్గవాగు ఎల్‌బీఎస్ నగర్ వద్ద మెయిన్ రోడ్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కొత్త పెట్రోల్ బంక్ నిర్మాణం జరుగుతోంది. రేపో, మాపో ఈ బంక్‌ను ప్రారంభించనున్నారు. ఈ బంక్ ఎదుట విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఉంది. దీనివల్ల వచ్చిపోయే వాహనాలకు ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్‌ఫారంను అక్కడి నుంచి వేరేచోటుకు మార్చాలని స్థానికులు కోరుతున్నారు. - ఇల్లెందు



ప్రశ్నించాల్సిన అధికారి : రాము,
ఏఈ పట్టణ విద్యుత్‌శాఖ, ఇల్లెందు
ఫోన్ నెంబర్: 9440814145

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.
కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గాంప్రసాద్ -79979 58226 టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083
సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24
మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600
టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183
ఎన్. శేషయ్య - 99121 99148